
# నారదుడు - నరలోక సంచారం



బత్తుల వీరయ్య

నృత్యాలే కాని, సంకీర్తన నృత్యాలే కాని, మణిపురి నృత్యాలన్నీ తన్మయత్వ భావంతో కూడుకొని, భగవంతుని పట్ల పూర్తి దీక్షా భావంతో నాట్యకారులు తమను తాము మరచిపోయేటట్టుగా ఉంటాయి.

ఈ ప్రాంతంలో వాడుకలో ఉన్న ఈ నృత్యాలన్నిటినీ మణిపూరి అని పిలుస్తున్నారు. అయితే ఈ ప్రాంతపు గిరిజన నృత్యాలను తోడుగా వాటికి విభిన్నంగా ఉన్న నాగా ప్రాంతంలోని ఇతర గిరిజన ప్రాంతాలలోని నృత్యాలను కూడా ఈ పేరుతోనే వ్యవహరించ వచ్చును

ఆధునికవిద్యావిధానాలు అమలుపరచడం వల్ల, భారతదేశంలోని ఉత్తర ప్రాంతాలలో మణిపూర్‌ను కమ్యూనికేషను నెలకొనడంవల్ల మణిపూర్ ప్రాంతంలోని సంగీత, నృత్య సాంప్రదాయాలను పొందుపరచడం కోసం, అవి కలకాలం కొనసాగడం కోసం ఆ మణిపూరి సాంప్రదాయాలలో శిక్షణయివ్వడానికి కొన్ని సంస్థలను నెలకొల్పారు మణిపూరి నృత్యాల అధ్యయనానికి సంగీత నాటక అకాడమి వారు జవహర్లాల్ నెహ్రూ పాఠశాలను నెలకొల్పారు ఈ పాఠశాలలో చాలా ప్రసిద్ధ గురువులు విద్యార్థులకు శిక్షణ యిస్తుంటారు. ఉదాహరణకు కీ. శే. గురు అమూబిసింగ్ రసనృత్యాలలోను, గురు బి. సానాసింగ్ సంకీర్తనలలోను ఇక్కడ శిక్షణ యిచ్చారు మణిపూరి నృత్యాలలోని అన్నిసాంప్రదాయాలలోను అక్కడ విద్యార్థులకు శిక్షణ యిస్తారు

మణిపూర్ లోయలో ఆనందం, ఆహ్లాదం, క్రీడలతో నిండిన ప్రపంచం కనిపిస్తుంది.

★

పెద్ద పట్టణంలో నాలుగు రోడ్లు కలిసిన సెంటరు. నారదుడు ముందుగా ఎటువెళ్దామా అని ఆలోచిస్తూ వుంటాడు. ఒక నిరుద్యోగి వడివడిగా అడుగు వేసుకుంటూ వచ్చి "స్వామీ. నాకిక తమరే దిక్కు. రక్షించండి." నారదుని పాదాలను పట్టుకుని ప్రార్థిస్తాడు.

నారదుడు ఉలిక్కిపడి "వత్సా! ఎవరు నువ్వు? నీకొచ్చిన కష్టమేమిటో చెప్పు నాయనా!" అంటూ రెండుభుజాలు పట్టుకుని అతన్ని లేవదీస్తాడు.

"నేనొక నిరుద్యోగిని స్వామీ!"

"ఏ ఉద్యోగం కావాలో చెప్పు వత్సా!"

"నాకు సన్యాసం ఇప్పించండి స్వామీ!"

"బాధపడకు నాయనా! నరుడు సంసార సుఖాలు అనుభవించవలెను, మోక్షానికి అర్హులు కారు."

"అయ్యో నాకు మోక్షం అక్కర్లేదు స్వామీ!"

నారదుడు ఆశ్చర్యంలో "మరి?"

"కేవలం పొట్ట నింపుకోవడంకోసమే సన్యాసం వాంఛిస్తున్నాను స్వామీ! స్వాములవారు, మఠాధిపతులు, శిష్యులు శిష్యగణంతో తీర్థయాత్రలు చేస్తూ, దేవుని అవతారాలా చెలామణి అవుతున్నారు. గొప్పవాళ్ళంతా వాళ్ళ కాళ్ళపైబడి ధనాలో ఏమో అర్పించుకుని, తమ పాపాల్ని ప్రక్షాళనం చేసుకుంటున్నారు. అందు కవసరమయిన చిట్కాలు బోధించి నన్నూ ఓ స్వామీజీగా ఆశీర్వదించండి. మీ పేరు చెప్పుకుని బతుకుతాను."

నారదుడు ఆశ్చర్యపోయి తేరుకుని "వత్సా పొట్టకోసమా ఇంత [illegible] పడుతున్నావు"

"ఏం చెయ్యను స్వామీ బి.ఎ. వరకు చదివాను. నా చదువుతో పాటు వయస్సు పెరిగిపోయింది. ఉద్యోగం యిమ్మని అడిగినవాళ్ళ కాళ్ళు పట్టుకున్నాను. ఒక్కరూ నా మొర విన్నపాపాన పోలేదు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో పేరు రిజిష్టరు చేశాను. ఒకపోస్టు కార్డు పిలుపు వచ్చింది. పెద్ద పదవులకి వాళ్ళు ఎంప్లాయిమెంటువాళ్ళను కోరారు. వాళ్ళు పంపిన పేర్లలో నాకంటే జూనియర్ల పేర్లున్నాయి. నా పేరు మాత్రం లేదు. ఆరా తీస్తే తెలిసింది, వాళ్ళంతా ముందే జాగ్రత్తపడి, తలా ఇంత, ఎంప్లాయిమెంటువాళ్ళ చేతుల్లో పెట్టి, వాళ్ళ పేర్లు పంపేలా చేసుకున్నారు. నా పేరెందుకు పంపలేదని ఎంప్లాయిమెంటు ఆఫీసు కెళ్ళి నిగ్గదీసి అడిగాను. నువ్వు జూనియరువని ముఖంమీద చెప్పి, ముందు బయటికి నడవ మన్నాడు. రొప్పు అడగటంవల్ల లాభం లేదను కుని, జ్యోతిష్కులను చూపించాను. వాళ్ళను ప్రార్థించాను. ఒకాయన జాతకం చూసి, నీకు లభించే నేస్తాము ఓ యోగ్యత పట్టుకుని రమ్మన్నాడు. వాళ్ళు అన్నమాట నిలబెట్టుకున్నారు. ఇంటర్వ్యూ వచ్చింది. శ్రీకృష్ణుడికి భార్య లెంతమంది? పానిపట్టుయుద్ధం ఎప్పుడు జరిగింది? గజనీ మహమ్మదు గురించి నీకేం తెలుసు? ఇలాంటివి ఇంకా కొన్ని. ఇవి ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలు. వడ్డీ విరిగేలా గొడ్డుచాకిరీ చేయాల్సిన గుమాస్తాకి. ఇవన్నీ ఎందుకు తెలిసి వుండాలో నా కర్థం కాలేదు. అక్కడ నాకు అన్యాయం జరిగిందని తర్వాత తెలిసింది. మంత్రిగారి మరదలు కొడుకు ఒకడు. ఆయన పి. ఏ. గారి బావగారు ఒకడు. కలెక్టరుగారి స్నేహితుడు ఒకడు. ఉద్యోగం యిచ్చే ఆఫీసరుగారి పర్సనల్ సలహా. స్థానిక ప్రముఖుల బాబాయి

రెండు. ఉన్న ఖాళీలు పీక్కే తలాకానిని పంచేసుకున్నారు. పోతే ఈ ఇంటర్వ్యూలు, గట్రా ఇదో తంతు. ప్రజల్ని మోసం చేయటానికి చేతిలో చిల్లిగవ్వ లేని బికారిలా మిగిలాను. నా బి. ఏ. డిగ్రీ వాలిక గీసుకుంటానికి కూడా పనికిరానిదయింది. పోనీ, అడ్డదిడ్డా త్రొక్కుడు అయినా. బ్రతుకుదామనుకుంటే. లైసెన్సు కావా లన్నారు. ఇక ఆ లైసెన్సు సంపాదించటానికి ఎన్ని లంచాలు పెట్టాలో ఎంతమంది కాళ్ళు పట్టుకోవాలోనని భయమేసి వస్తుంటే తమ దర్శనమయింది. స్వామీ తమ రెవరో, ఎటునుండి యిటకేతెంచారో, తమ పరిచయ భాగ్యం కలిగించారు కాదు."

"వత్సా! బ్రహ్మమానస పుత్రుడను దేవలోక వాసిని. త్రిలోక సంచారిని. నారద నామధేయుండను. దేవదేవుడగు శ్రీమన్నారాయణుని ఆదేశానుసారము మీ లోకమున కేతెంచాను."

"నారద మునీంద్రులకు ప్రణామములు. దేముళ్ళు మాకు అన్యాయమే చేస్తున్నారు స్వామీ"

"వత్సా!"

"అవును మునీంద్రా! ప్రజల సొమ్ముతో పాటు, దేముళ్ళ సొమ్ము గుటుక్కున మ్రింగి, త్రేన్చేవాళ్ళు ఎక్కువయ్యారు. దేముళ్ళు కళ్ళు మూసుకుని ధ్యానిస్తున్నట్లు నటిస్తున్నారు. దేముణ్ణి చూడటానికి ధర్మదర్శనము, డబ్బుదర్శనము. రికమండేషను దర్శనము, లంచం దర్శనము యిలా ఎన్నో రకాలు స్వామీ యిప్పుడు మీకో మార్గదర్శికావాలి. అవునా!"

"నారాయణ"

"నేను వస్తాను నడవండి. మహర్షి ఏమిటా పరాకు! ప్రక్కకురండి. ఇవి మా సిటీ బస్సులు ఫుట్‌పాత్‌ల మీద నడుస్తున్న వాళ్ళను సైతం ఇట్టే ఎక్కించేస్తుంటాయి. మా గవర్నమెంటు వారు కుటుంబ నియంత్రణ ద్వారా జనాభాను తగ్గిస్తుంటే మా సిటీ బస్సుల వాళ్ళు బస్సుల ద్వారా జనాభాను తగ్గిస్తున్నారు"

"కుమారా బంగారానికి బదులు అంగళ్ళలో ఆభరణాలు కన్పిస్తున్నాయి, దేశ సౌభాగ్యం చెరవాలేదు. అవునా?"

"తొందరపడకండి స్వామీ! అవి బంగారపవి కావు. గిల్టు నగలు. ఈ నగలు ఉన్నవాళ్ళు ధరిస్తే నిజమైన బంగారపునగలుగాను. లేనివాళ్ళు ధరిస్తే గిల్టునగలుగాను. కన్పించటం. ఈ ఆభరణాల్లో వున్న ప్రత్యేకత.

మున్సిపాలిటీ పనివాళ్ళు వరసపెట్టి రోడ్లు వూడుస్తూ వస్తుంటారు. నిరుద్యోగి ఒక పని వాని దగ్గర కెళ్ళి ఏమిటోయ్ విశేషమని అడిగాడు, "మంత్రులు వొస్తున్నారంటండి" అతను చెప్పాడు.

నారదుడు "కుమారా ఏమిటట!"

"మంత్రులు అంటే మా దేముళ్ళు వస్తున్నారటండి. ఓట్లు వేసేవరకు వాళ్ళకు మేము దేముళ్ళము. ఓట్లు వేసిం తర్వాత ఓ అయిదేళ్ళు వాళ్ళు మాకు దేముళ్ళు. మున్సిపాల్టీ వాళ్ళు తాము వొస్తున్నారంటే తప్ప, రోడ్లు శుభ్రం చేయరని, మా మంత్రులకు తెలుసు. రోడ్డుమీద దుమ్ము, దుమ్ము వచ్చే పోయేవాళ్ళమీద కొడితే తప్పు. మంత్రులు వొస్తున్నట్లు తెలియదు. ఇదో పల్లె సిటీ."

నారదుడు ఒక వైపు వింతగా చూడటం నిరుద్యోగి గమనించాడు. చిరుగులైన బట్టలు ధరించిన ఒక యువకుడు గెంతుతూ కాఫీ హోటలు మెట్లు ఎక్కుతున్నాడు.

"మునీంద్రా! దీన్ని గొట్టంప్యాంటు స్టయిలంటారు. మీరు సరిగ్గా చూడలేరు. ఎవీ ఎక్కలేరు. అలా గెంతటమే స్టయిలు. మహర్షి! ఆ వరస చూడండి. పంచదార కోసం. మొన్నటి వరకు నిలబడి పంచదార ఇచ్చారు. కంట్రోలు పెట్టారు. వొచ్చాయి మకు తిప్పలు ఈ వరస చూడండి అది చౌకబియ్యం డిపో. ఆ బియ్యంలో రాళ్ళు రప్పలు, పురుగు, పుట్రా అన్నీ వుంటాయి మా వాళ్ళకు ఒకరోజు కష్టపడి సంపాదించటానికి, మర్నాడు క్యూలో నిలబడి బియ్యం కొనటానికి, జీవితం సరిపోతున్నది. ఆ [illegible] చూడండి. నగ్నంగా వున్న సినిమా బొమ్మలు చూడండి. సినిమాల్లో సౌందర్యాల పోటీలు ముఖ్యాలకు నగ్న దృశ్యాలు, డాన్సులు. మా పెద్దవాళ్ళు మా దేశం విడచి పారిపోయి నట్లున్నారు స్త్రీలు, బొమ్మలు చూపించి, డబ్బు చేసుకోవాల్సిన గతి పట్టింది. మా నిర్మాతలకు."

"నారాయణ! వత్సా ఎవరది?"

"అమ్మాయిల్లా" జుట్టు పెంచుకున్న వాళ్ళేరా అబ్బాయిలే, జుట్టు పెంచుకొని, మెడలో లాకెట్లు, అమ్మాయిలు ధరించే గుడ్డతో తయారయిన ప్యాంటు, షర్టు. పెద్ద అద్దాల కళ్ళజోడు ఇదేదో హిప్పీ స్టయిలంట స్వామీ"

"అలాగా నేను గుర్తించలేకపోయాను సుమా"

"మేము అబ్బాయి ఎవరో, అమ్మాయి ఎవరో దగ్గరకొచ్చే వరకు తెలుసుకోలేక ఛస్తున్నాము."

"మునీంద్రా! ఈ ప్రహరీ గోడలు చూడండి. ఒక మంత్రిగారి తోటలుడి పినతల్లి మనవడుకి తోళ్ళ పర్మిట్లు ఇవ్వటానంటె ప్రభుత్వం లో దాపొసులు గ్రాంటు ఇచ్చింది. లక్ష రూపాయలు గాను ఈ గోడలు మాత్రం మిగిల్చాడు ఆ మహానుభావుడు ఈ భవనం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమయింగనో, ప్రారంభోత్సవంఅయి పని చేయటం మొదలు పెట్టిందనో ప్రభుత్వం వద్ద రికార్డులున్నటుగా వినికిడి."

"మహర్షీ! నాలుగు అంతస్తుల, ఆ భవనం చూడండి. ఏ క్లాసు కంట్రాక్టరు స్వాహారావు గారిది. మొదట ఆయన బట్టల దుకాణంలో గుమస్తా. ఇలాంటి వాళ్ళు మా దేశంలో చాలా మంది వున్నారు. మా కంట్రాక్టర్లను సిమ్మెంటును చూస్తే పరమ అసహ్యం. అందుచేతనే వారు సిమెంటుకోటాలన్నీ నేరుగా బజారు దుకాణాల్లో కెళ్ళిదిగుతుంటాయి. క్రింద నుంచి పైకి అందరికీ వాటాలుంటాయనుకోండి. అది వేరే సంగతి. భవనాలు కూలి పోవటం, బ్రిడ్జిలు కొట్టుకపోవటం కంట్రాక్టరకు ఇసుక మీదున్న ప్రేమ వలనే."


"వత్సా ఎవరువాళ్ళు" ఇద్దరు స్త్రీలు జుట్టులు పట్టుకుని, లెంపలు వాయించుకుంటున్నారు.

"మంచినీటి తగాదా స్వామీ! పరిపక్వ పంపులు మున్సిపాల్టీవాళ్లు చచ్చినా పెట్టరు. వారి పుణ్యమా అంటూ ఈ ఫ్రీ సినిమాలు ఉదయం సాయంత్రము చూస్తుంటాము.

"మహర్షి! అటు చూడండి! అది పెంటకుప్ప. అక్కడ నివసించటం పందుల జన్మహక్కు. ఆ ప్రక్కనదే భోజన హోటలు. క్లీనరు ప్లేట్లు ఎంగిలి విస్తళ్ళు అక్కడ గిరాటేసి వెళ్ళాడు. ఆకుల్ని కెలుకుతున్న పందులపై దౌర్జన్యం చేసి, వాటిని తరిమి కుక్కలు పోట్లాడుకుంటున్నాయి. ఎక్కడ్నుంచి వచ్చారో ఒక స్త్రీ. పురుషుడు, చిన్న కుర్రాడు కుక్కల్ని దావనాని తరిమి. తాము ఎంగిలి ఆకుల్ని విడదీసి. వాటిల్లోని మెతుకుల్ని ప్రోగు చేసి. వాటిల్లోదే ఒక మంచి ఆకుని అందులో వేస్తున్నారు. వేసిన మెతుకుల్ని పచ్చిగా కుర్రాడు తినేస్తున్నాడు. మొగాడు, ఆడది ముఖాలు చూసుకుని వాళ్ళ కన్న నేనానికి ఏమి అనలేక చూస్తూ వూరుకున్నారు. అటు పందులు, యిటు కుక్కలు నోటికాడది పోయిందుకు జాలిగా చూస్తున్నాయి.

"నారాయణ" ఆ దృశ్యం చూడలేక నారదుడు ముఖం త్రిప్పుకున్నాడు

"మునీంద్రా! ఇటు చూడండి ఇది ఒక ఉద్యోగుల యూనియన్ ఆఫీసు ఉద్యోగులకు జీతాలు చాలటంలేదని. జీతాలు చాలకపోతే సమ్మె



చేస్తామనో, చేశో. ప్రభుత్వాన్ని బెదిరించి జీతాలు పెంపు చేయించుకుంటారు వాళ్ళ జీతాలతోపాటే మా షావుకార్లు వస్తువుల ధరలు పెంచి పూడ్చుకుంటారు. మళ్ళీ కథ మొదటికే వస్తుంది. మహర్షీ ఇటు వెళ్దాము రండి. ఇవన్నీ పేదవాళ్ళ గుడిసెలు, రోడ్డుమీద మురుగు పారుతున్నది. ఇది స్వామీ మా పట్టణ నిజరూపం. మా మున్సిపాలిటీవాళ్ళకు రోడ్లు బాగుచెయ్యండి, లేదా దాటటానికి వడవలన్నా వేయండని వినతిపత్రం సమర్పించాము. వాళ్ళేది చేసేటట్లు లేరు."

వీధి మలుపులో పెద్ద గలాటా జరుగుతున్నది. ఒక మొగాడు ఆడదాన్ని జుట్టు పట్టుకుని చితక తన్నుతున్నాడు.

"వత్సా! ఎందుకలా...?" నారదుడు అడిగాడు. నిరుద్యోగి దగ్గరకెళ్ళి తెలుసుకుని వచ్చాడు "వాడి పేరు రంగడు. కష్టపడి తెచ్చిన డబ్బుతో ప్రభుత్వ సారాయి త్రాగి వచ్చాడు. వాడి రెక్కల కష్టం మీదే వాడి భార్య ఏడుగురు పిల్లలు బ్రతకాలి. ఉత్త చేతుల్తో ఇంటికి వెళ్తే, వాడి పెళ్ళాం తిట్టింది. అందుకు ఫలితం అనుభవిస్తున్నది. ఉన్నవాడు తిన్నది అరక్క బార్లలో త్రాగి చిందులు వేస్తుంటే లేనివాడు తిండికోసమని సంపాదించిన డబ్బుతో త్రాగి గంతులు వేస్తున్నాడు. మా దొరతనంవారు సారాయిమీద లక్షల ఆదాయం వస్తున్నదని చంకలు ఎగరేస్తుంటే, మా సినిమావాళ్ళు త్రాగని వాకొడుకెందుకు ఈ లోకంలో" అంటున్నారు.

"మునీంద్రా! ఆ కుర్రాడిని చూడండి. ఇంట్లో వుండి పిల్లల్ని ఆడించటమే వాడి పని. ఇక్కడి వాళ్ళు పిల్లల్ని బడికి పంపించరు. నచ్చచెప్పినా వినరు. వాడు రెక్కలు రాగానే ఎగిరిపోతాడు. మూటలు మోస్తాడు. రిక్షా లాగుతాడు. హోటల్లో కప్పులు కడుగుతాడు. సినిమా హాల్లో జంతికలు అమ్ముతాడు. జేబులు కొడతాడు. జైలు కెడతాడు. త్రాగుతాడు. దేన్నో వెంటేసుకొస్తాడు. మురుగు కాలవ ప్రక్కనే గుడిసె వేస్తాడు. పిల్లల్ని కంటాడు. అది ఎవరితోనో పోతే ఏడుస్తాడు. ఇదీ ఇక్కడి జీవితం."

"వత్సా! మీ ప్రజలింత నికృష్టమైన జీవితం గడుపుతుంటే, మీ పాలకులేం చేస్తున్నారు? ఇందుకు బాధ్యులు వారే గదా?"

"అవును స్వామీ! వీళ్ళందర్నీ బాగుచేయటానికి మా పాలకులకు టైమూ, ఓపికా రెండూ లేవు"

"వత్సా! నువ్వనేదేమిటి?"

"నిజమే స్వామీ! వినండి మరి. మా నాయకులు ఎంతో కష్టపడి పార్టీ టికెట్ సంపాదించి ఎలక్షనులో లక్షలు ఖర్చుపెట్టి, ఎన్నో వాగ్దానాలు చేసి గెలుస్తారు. పార్టీ టికెట్ దొరకని వాళ్ళు కొత్త పార్టీ పెడతారు. ముందు చిన్న మంత్రి వర్గమని ప్రకటిస్తారు. నేను మంత్రి కావాలంటే, నేనని తన్నులాట ప్రారంభమవుతుంది. బెదిరింపులు, అలుగుళ్లు చివరికి బయట వుంటే, మంత్రి వర్గానికే ప్రమాదమని తోచిన ప్రతి వ్యక్తికి మంత్రిపదవి ఇస్తారు, మంత్రి వర్గం కొండవీటి చేంతాడు లా పెరిగి పోతుంది. పదవిలోకి రాగానే ఇల్లులేని వాళ్ళకు ఇళ్లు, భూములులేని వాళ్ళకు భూములు ఉద్యోగలు లేనివాళ్ళకు ఉద్యోగాలు పంచేస్తున్నాము. క్యూలో నిలబడండి. వెంటవెంటనే పేపరు ప్రకటనలు అంతవరకే.

ఇంతలో డాక్టరు సీటు నుంచి, ఫ్యాను ఉద్యోగము వరకు యిప్పిస్తానని తను చేసిన ఎలక్షను వాగ్దానాలు వచ్చి పీకలమీద కూర్చుంటాయి. ఇక తన తన బంధువుల సంగతి, ఎలక్షనులో తను ఖర్చుపెట్టిన సొమ్ము సంగతి చూసుకోవటం సరిపోతుంది. మంత్రిపదవి ఆయువు ఐదేళ్ళు-అప్పుడే సంవత్సరం గడిచిపోయింది. ఏదో వంకతో విదేశ పర్యటన పూర్తవుతుంది. నాయకులు ఓడిపోయిన పార్టీ నుండి వెళ్ళి, గెలిచిన పార్టీలో చేరటం మొదలవుతుంది. ఇక ప్రభుత్వాన్ని అదుపులో వుంచాల్సిన ప్రతిపక్షాలు వొక్కోటి రెండేసి, మూడేసి ముక్కలయి కూర్చున్నాయి. ఇంతలో ప్రాంతీయతత్వమో, భాషాసమస్యో ఏదో తలెత్తుతుంది. ఆస్తి నష్టాలు విదేశాల నుంచి కోట్లకు కోట్లు అప్పులు తెచ్చి వాడుతూవుంటారు. పేపర్లో "మంత్రివర్గ పునర్నిర్మాణం సాధ్యమా?" అంటూ పెద్ద అక్షరాలతో వార్త. చివరికి సాధ్యమే అంటూ ముగుస్తుంది. హరి భగవంతుడా! ఎవరి పదవికి ఆయువు మూడిందోనని గాబరాపడతారు. మంత్రి వర్గములోంచి తప్పుకోమంటే, ఆయనేమో మంత్రిగావుంటేనే ప్రజలకు సేవచేయటానికివీలవుతుందని మొరపెట్టుకుని, పదవికి అంటి పెట్టుకుని వుంటే ఒక్కరు వినిపించుకోరు. బలవంతంగా బయటికి గెంటుతారు. ఇంతలో కరువులు తలెత్తుతాయి. కరువు ప్రాంతాల పర్యటనలు. సహాయనిధులు విడుదలయి అనవసరమయిన వాళ్ళకే అందుతూ వుంటాయి ఇక ప్రభుత్వ యంత్రాంగం ఏ ఆఫీసుకు వెళ్ళినా లంచం లేందే పనికాదు ప్రభుత్వ సంస్థలలో అనుబంధ సంస్థలలో అవినీతి, అవకతవకలు, పేపరు వార్తలు. వాటాలు కుదరకపోతే పేపరు ప్రకటనలు ద్వారా యుద్ధాలు, దోచుకున్నవాడికి దోచుకున్నంత మహాదేవ. ఇది కలియుగంకాదు. కల్తీయుగం. ఉప్పులో, పప్పులో, పంచదారలో, మందుల్లో, ఎరువుల్లో, నూనెల్లో, చివరికి మనుషుల మనసుల్లో అంతా

(మిగతా ౫౩వ పేజీలో)

# దీపాన్ని ఆర్పకు!

— గంధం జోయెల్

ముందే చెప్పాను
దీపాన్ని తిట్టకురా బాబూ!
అంటే విన్నావా?
చీకటినే తిట్టి, పోగొట్టలేని
వట్టిమట్టి మనిషివి
దీపాన్ని తిట్టడమెందుకు?
కోపాన్ని తాపాన్ని అణచుకోలేక
ఉల్టాసీదా వాగడమెందుకు?
ఉగ్రరూపాన్ని దాల్చడమెందుకు?
చీకటిని ప్రేమిస్తూ
లోకంలో సంస్కర్తగా నటిస్తూ,
పేదప్రజలను దోస్తూ
నీతికడుపులో కత్తులుదూస్తూ
బ్రతికేనువ్వు
దీపాన్ని తిట్టను రానాయనా!
అని చెబుతే విన్నావా?
అదినీకు ఏ అపకారంచేసిందో
నిముషం ఆలోచించావా?
మేడమీద చలువగదుల్లో
ఆనందాన్ని పిండుకుంటూ
గుడిసెల్లో గుడ్డిదీపాన్ని
ఆర్పజూస్తావా?
వెలుతురులేనిది
ఎలాజీవిస్తావు?
దీపాన్ని తిడితేతిట్టు
కానీ, ఆర్పకు!
నీ బ్రతుకు నాశనంచేసుకోకు!
వర్షం కురవడంలేదని
దేముణ్ణి తిడతావా?
కన్నతల్లి అన్నంపెట్టడంలేదని,
మాతృమూర్తినే కాలదన్నుతావా!
ఇకనైనా తెలుసుకో తమ్ముడూ!
జండా ఎగరెయ్యి, కానీ
జండాక్రింద గూండాలను పెంచొద్దు!
నీలోవుంది జ్యోతి!
నాలోవున్నది పరంజ్యోతి!
రెంటివెలుగూ కంటికి
సూటిగా కన్పిస్తుంది!
ప్రజలందరం కదిలేదీపాలం!
నువ్వూ, నేను నవ్వే దీపాలం!!
అందుకే దీపాన్ని తిట్టడం
నిన్ను నువ్వే తిట్టుకోవడం!
దీపాన్ని తిటకు!
దీపాన్ని ఆర్పకు!!

ఆశ్చర్యం వేసింది. "నాకా మీకా" అన్నాను.

"అవ్వే మాటలు కూడాను" చీరకొంగును తలమీద నుంచి గడ్డం మీదకు తీసుకుంది. పుత్తడి బొమ్మలా అనిపించింది.

"నిజం చెప్పండి మీరు దేన్ని గురించో ఆలోచిస్తున్నారు కదూ"

..............

"ఈ ఒక్క రాత్రికి అన్నిటినీ మరిచిపోలేరూ"

ఆవిడ ఏం మాట్లాడుతోందో నాకర్థం కావటం లేదు. అన్నిటికీ 'ఊ' మాత్రం కొడ్తున్నాను. తరువాత ఆవిడ వెళ్ళిపోయింది. వెళ్ళిన తరువాత అనిపించింది. కనీసం పేరైనా తెలుసుకోలేదే అని ఏమై వుంటుందో... యింత అందమైన ఆడవాళ్ళు పెట్టుకునే పేర్లు ఎలా వుంటాయో

* * *

ఆ సాయంత్రం నాకు బాగా జ్ఞాపకం.

ఆ నవ్వుకోసం మళ్ళీ మనసు తపనబడింది.

చెరువు ఒడ్డున నిలబడి ఆవిడకోసం ఎంతో సేపు ఎదురు చూశాను. ఎక్కడా కనబడలేదు. తనవ కొక ఆలోచన మనస్సుని ఒరుసుకుంటోంది. బంగళాలో సిమెంటు బెంచీ మరీ చల్లగావుంది. ఎక్కువసేపు కూర్చోలేక పోయాను. లేచివచ్చి పొన్నాగ చెట్టు నానుకుని నిలబడ్డాను. వెనకనుండా వచ్చి నా కళ్ళను మూశాయి ఎవరివో రెండు చేతులు. గాజులు చప్పుడవటంతో కనుక్కున్నాను.

'నిన్న రాలేదేం, ఒక్కతినే ఒంటరిగా కూర్చో వలసివచ్చింది' అంది మెడచుట్టూ చేతులు వేస్తూ.

మరి పదేళ్ళయినా ఆ కళ్ళల్లో మత్తుతో ఆ బిగువుతో యిలానే బ్రతగ్గలదని పించింద ఆవిడ నాకు

'నాకు ఆడవాళ్ళమీద నమ్మకం తక్కువ. అన్నట్టు మీరు నిన్న ఇక్కడికి వచ్చారా?'

ఆవిడ ఒకటే నవ్వు.

లేచి నిలబడ్డాను. ఆవిడింకా నవ్వుతూనేవుంది. దగ్గరకు వెళ్ళి చేయి అందించాను. ఆశ్చర్యంగా చూసింది.

చేయి అందించినపుడు ఆవిడ మరింత చేరువగా వచ్చింది నాకు. గుండెలమీద చేర్చుకోవా లనిపించింది.

'వదిలెయ్యండి నన్ను' అంది బలహీనంగా.

'ఏం'

'నేను చెప్పలేను నాగురించి అడక్కండి'

సిగలో మల్లెపూలు దారంనుంచి విడివడి మా మధ్యగా పడ్డాయి. వంగి తీయబోయాను.

'వాటికా అదృష్టం లేదులెండి'

ఏడుస్తోంది ఆవిడ

'ఎమిటో చెప్పు అనవసరంగా ఎందుకు బాధ పడటం.'

జవాబేం చెప్పలేదు. నా ప్రశ్న అంత బరువైందని నిజానికి నాకు తెలీదు.

'ఇష్టం లేకపోతే చెప్పకు.'

* * *

కురులన్నీ గాలికి లేచి ముఖానచిందరవందరగా పడ్డాయి. వాటిని సర్దుకుంటూ అంది. "నన్నేం అడక్కండి మీకు పుణ్యం వుంటుంది." అని అరచేతుల్లో ముఖం దాచుకుని ఏడ్చింది. పొందికగా వున్న నా మనసు గాయపడింది. ఈవిడ మనస్సులో ఎన్ని అగాధాలున్నాయో, వాటి నన్నిటిని గుండెల్లోనే పదిలంగా దాచుకుని పైకి పైకి మాత్రం చిరునవ్వు నవ్వుతోంది ఆమెపెక పుల్తి చూశాను. వణుకుతున్నాయి. చెక్కిళ్ళ

గుండెలు పగిలేలా ఏడ్చింది.

"మీ కర్థంగాదులెండి. నా మీద మీ కెందుకింత జాలి నాలాగా బ్రతకడానికి ఎవరైనా ఎంత పాపం చేసుకోవాలో!"

* * *

ఆ తర్వాత చాలా రోజుల వరకూ ఆవిడ నాకు కనిపించలేదు. మరో నెలరోజుల తరువాత అనుకుంటాను - చెరువు దగ్గర చేపలు పట్టుకునేవాళ్ళు ఓ పదిమంది కనిపించారు. వాళ్ళల్లో ఎక్కడైనా ఆవిడ కనిపిస్తుందేమోనని ఆత్రంగా చూశాను. ఆవిడ్నిగురించి ఆలోచించడం వ్యసనంలా తయారైంది. ఓసారి కనిపిస్తే బావుణ్ణు. పిచ్చిగా శూన్యంలోకి చూస్తూ చెరువుగట్టు దగ్గర మెట్లమీద కూర్చున్నాను. వాళ్ళేదేదో మాట్లాడుకుంటున్నారు. మధ్య మధ్యలో పెద్దగా నవ్వులు వినిపిస్తున్నాయి. చివరి బస్సుకూడా వచ్చి వెళ్ళిపోయింది. అంటే పది దాటిందన్నమాట

తిరిగి వెళ్ళిపోతుంటే పెద్ద పెట్టున కెవ్వున అరచిన కేక వినిపించింది. భయంతో వెనక్కి తిరిగాను. చెరువు ఒడ్డున దుంగకి జుట్టు పట్టుకుని ఎవరిదో శవం గుంజాటన పడుతోంది. చేపలుపట్టుకునేవాళ్ళంతా చుట్టూతా చేరారు. చీకట్లో ఆ శవం ఎవరిదో స్పష్టంగా తెలీటం లేదు. ఒంటిమీది చీర మాత్రం గాలికి లేచిన బుడగలా నీటిమీద తేలాడుతోంది. రోడ్డవతలి ఇళ్ళలోంచి లాంతర్లతో పరుగెత్తుకొచ్చారు జనం. దీపం వెలుగులో శవం ముఖం చూచి భీతితో కెవ్వున అరిచాను. కళ్ళు బైర్లు కమ్మాయి. నా కళ్ళు నన్ను మోసం చేయకపోతే నిజంగా ఆవిడే —

ఆవిడ మెడమీద రక్తంలో గీత గీచినట్టు ఒంటినిండా కత్తిపోట్లు. శరీరం కొరకొరలాడింది ఒంటిమీది తెల్లచీర రక్తాన్ని పూసుకుని పూర్తిగా ఎర్రబడింది.

నా మనస్సుకేమైందో ఏమో చిన్న పిల్లాడిలా ఏడవటం మొదలు పెట్టింది. శరీరంలో వణుకు తగ్గడంలేదు. నడిస్తే పళంతప్ప పడిపోతానేమో! భయంతో పరుగెత్తాను.

* * *

తెల్లవారిన తరువాత ఎక్కడబడితే అక్కడే కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. - "దంపం పరెవరితోనో తిరుగుతోందని అనుమానం వేసి ఆ వుంచుకున్న నాయుడు చంపేసేడు" అని.

---

# నారదుడు -
# నరలోక సంచారం

(13 వ పేజీ తరువాయి)

శ్రీ: ఐదేళ్ళకాలం పూర్తికావచ్చింది. మళ్ళీ ఎన్నికల రంగం సిద్ధం. సాధించిన అభివృద్ధి అంటూ పేపర్లో ఏవో అంకెలు ఎయిర్ కండిషను రూముల్లోంచి బయటపడి. కార్లుదిగి, ఓట్లకోసం పాదయాత్రలు. బలహీనవర్గాల, దళితవర్గాల అభివృద్ధి. తిండిలేనివాడికి తిండి, భూమిలేని వారికి భూములు, ఇలులేనివాళ్ళకు ఇళ్ళు... పాతపాటే మళ్ళీ మొదలు. నారదమునీంద్రా మీరు మాకో సహాయం చేసిపెట్టాలి. చేస్తారంటే చెప్తాను "

"చెప్పు వత్సా! తప్పకచేస్తాను."

'స్వర్గలోకములో వున్న మా గాంధీగారికి ఇలా చెప్పండి. మానాయకులకు ఐదేళ్ళ కొకసారి గాంధీగారు తప్పక గుర్తు వస్తున్నారని, వారి ఆశయాలు, ఆదర్శాలు వల్లిస్తుంటే సభల్లో ఈలలు, చప్పట్లు ఇంకా మ్రోగుతూనే వున్నాయని, ఇకముందుకూడ మ్రోగుతూనే వుంటాయని. చాలు. ఇంకేమీ చెప్పకండి'

"వత్సా! దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకు శ్రీమన్నారాయణుడు అవతరించాల్సిన సమయం ఆసన్నమయింది"